క్లుప్తంగా

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి


వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సీతారాం

సత్తుపల్లిటౌన్: చిన్నారులకు తొమ్మిది రకాల ప్రాణాంత వ్యాధుల నుంచి రక్షించేందుకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సత్తుపల్లి డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ టి.సీతారాం అన్నారు. సత్తుపల్లిలోని జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. పిల్లలకు హెపటైటీస్–బి, బీపీటీ, పోలియో, మిజిల్స్, పెంటావాలెంట్ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుమతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ


విగ్రహ ప్రతిష్ఠలో మట్టా దయానంద్, భక్తులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని బేతుపల్లి పెద్దచెరువు వద్ద గల శ్రీగణేష్ గుడి వద్ద ఏర్పాటు చేసిన శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని గురువారం హర్యానకు చెందిన ఉజ్జయిని అకాడ్ ప్రముఖ్ శ్రీరాజేష్‌నాథ్ అఘోరా ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సాయినాథుడికి ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లోని సాయిబాబా ఆలయాల్లో గురువారం ఆలయాల అర్చకులు సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. బాబాకి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు బాబాని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ఆలయంలో సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. ఈ పూజా కార్యక్రమాలల్లో ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు ప్రారంభం

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రామ మాజీ సర్పంచ్ కురుగుంట్ల పెద్దసైదారెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు రవీందర్‌రెడ్డి గురువారం తాగునీటి బోరును ఏర్పాటు చేశారు. ఎస్సీ కాలనీ ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తాగునీటి బోరును ఏర్పాటు చేసిన రవీందర్‌రెడ్డిని కాలనీ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సకినాల అంజయ్య, నర్సింహారావు, శెట్టి సురేష్, పోతురాజు ఉపేందర్, హుస్సేన్, జయరాజు, రవీందర్, లాలు, రామారావు, శివ, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ

సత్తుపల్లిరూరల్: మండలంలోని అంబేడ్కర్‌నగర్‌కు చెందిన బత్తుల శ్రీనివాసరావు మృతి చెందాడు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబాన్ని ఎల్‌ఐసీ ఏజెంట్ కంభంపాటి కాంతారావు పరామర్శించి క్వింటా బియ్యం అందించారు. అదే విధంగా అంబేడ్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను హిజ్రాల చేతుల మీదుగా పంపిణీ చేశారు. దివ్యాంగుడికి ట్రైసైకిల్, అనాథలకు భోజనం, అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం ఇలా తనవంతు సాయం చేస్తుండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకున్నదాంట్లోనే సాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కాంతారావును పలువురు అభినందించారు.

సీపీఎం సీనియర్ నాయకురాలు మృతి

కారేపల్లి: మండల పరిధిలోని చీమలపాడు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకురాలు, తెలంగాణ సాయుధపోరాట యోధురాలు రాచర్ల జయరామయ్య సతీమణి రాచర్ల మహాలక్ష్మి (82) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కె.నరేంద్ర ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీపీఎం పట్ల అత్యంత విశ్వాస పాత్రురాలైన రాచర్ల మహాలక్ష్మి అందరికీ ఆదర్శమన్నారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఎం నాయకులు మద్దెల నాగయ్య, మన్నెం బ్రహ్మయ్య, మాలోతు రాంకోటి, ఎరిపోతు భద్రయ్య, కొండ వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఇక అద్దాల్లా రహదారులు

- మధిర నియోజకవర్గంలో లింక్ రహదారులకు మహర్దశ
- నెరవేరిన డిప్యూటీ సీఎం హామీ
- ఒకే దఫాలో రూ.వందల కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు


సువర్ణాపురం – ముత్తారం రోడ్డు


బీటీగా మారనున్న గంధసిరి – పెద్దమండవ రహదారి

ముదిగొండ: మధిర నియోజకవర్గంలో లింక్ బీటీ రహదారులకు మహర్దశ పట్టనుంది. దీంతో నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్త పరుస్తున్నారు. మధిర ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారు. నియోజకవర్గ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా అత్యధిక నిధులు ఒకే దఫాలో మంజూరు చేయించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో లింక్‌రహదారులు, రాకపోకలకు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు చర్యలు చేపట్టారు. మధిర నియోజకవర్గంలోని మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకానితో పాటు ముదిగొండ మండలంలోని దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించనుంది.

ముదిగొండ మండలంలో 25బీటీ రోడ్లు..

మండలంలోని ముత్తారం – వల్లాపురం రోడ్డుకు రూ.కోటి, వల్లాపురం – గంధసిరి రూ.4.40కోట్లు, గంధసిరి – పెద్దమండవ రూ.7.50కోట్లు, పెద్దమండవ – వల్లాపురం రూ.4.30 కోట్లు, సువర్ణాపురం – ముత్తారం రూ. 1.75కోట్లు, గోకినేపల్లి – కట్టకూరు రూ. 5.30కోట్లు, కట్టకూరు – సీతారాంపురం రూ. 2.20కోట్లు, జెడ్పీ రోడ్డు రూ. 2.30కోట్లు, మల్లారం – మల్కాపురం రూ. 2.80కోట్లు, మల్లారం – గండ్రాయి రూ. 2.30కోట్లు, గంధసిరి – వల్లాపురం రూ. 4కోట్లు, గంధసిరి – అమ్మపేట శ్రీవెలగొండ వేంకటేశ్వరస్వామి టెంపుల్ రూ. 3.25కోట్లు, గంధసిరి – బాణాపురం రూ. 5.45కోట్లు, పెద్దమండవ – మల్కాపురం రూ. 3.40కోట్లు, అయ్యగారిపల్లి – బాణాపురం తండా రూ. 3.50కోట్లు, కమలాపురం – జిల్లేడుగడ్డ రూ. 2.25కోట్లు, అయ్యగారిపల్లి ఎస్సీ కాలనీ ఆర్‌అండ్‌బీ రోడ్డు వెంకటాద్రి చెరువు అలుగు వరకు రూ. 1.60 కోట్లు, కమలాపురం – అంకమ్మ టెంపుల్ నుంచి – అమ్మపేట శ్రీవెలగొండ వేంకటేశ్వరస్వామి టెంపుల్ వరకు రూ.3కోట్లు, కమలాపురం ఎస్సీ కాలనీ నుంచి పమ్మి వరకు రూ. 2.40కోట్లు, వనంవారికిష్టాపురం – సువర్ణాపురం క్రాస్‌రోడ్డు వరకు రూ.4కోట్లు నిధులు మంజూరు అయ్యాయి.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం..



మధిర నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లోఅభివృద్ధి పరిచేందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అత్యధిక నిధులు ఒకే దఫాలో మంజూరు చేశారు. ముదిగొండ మండలవ్యాప్తంగా డిప్యూటీ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశాం. మారుమూల ఉన్న పల్లెలను గుర్తుంచుకుని దశాబ్దాలుగా ఉన్న సమస్యలను రూపుదిద్దేందుకు అత్యధిక నిధులు మంజూరు చేయించారు.

– కందిమళ్ల వీరబాబు, మాజీ ఎంపీటీసీ, యడవల్లి

అభివృద్ధికి నిధులు మంజూరు..



మధిర నియోజకవర్గంలో 5మండలాలకు ఒకే దఫాలో భారీగా రూ.334 కోట్లు మంజూరు చేసిన ఘనత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకే దక్కింది. ఈ అభివృద్ధికి మారుమూల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా రూపుదిద్దేందుకు పలుమార్లు ఎన్నికల ముందు చెప్పారు. చెప్పింది చేసి చూపించారు. ఈ కృషి, పట్టుదలతోనే ఈ కొత్త ప్రభుత్వంలో ఈ సారి పల్లెలన్నీ మహర్దశకు చేరనున్నాయి.

– వనం ప్రదీప్తచక్రవర్తి, సొసైటీ డైరెక్టర్, కమలాపురం

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా


ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

ఏన్కూరు: గురుకుల విద్యాలయంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తెలిపారు. స్థానిక గురుకుల విద్యాలయంలో ప్రహరీ నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గురుకులంలో టాయ్‌లెట్ సమస్య, విద్యార్థుల విశ్రాంతి గదులు శిథిలావస్థలో ఉన్నాయని ప్రిన్సిపాల్ తూడి శ్రీనివాసరెడ్డి తెలిపారని.. ఈ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరావు, జెడ్పీటీసీ బాదావత్ బుజ్జీ, నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, భూక్యా లాలు, మేడ ధర్మారావు, స్వర్ణ నరేందర్, స్వర్ణ ప్రహ్లాదరావు, వాసిరెడ్డి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన


చింతకాని: బొప్పారంలో శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ పూర్ణయ్య

ఎర్రుపాలెం/చింతకాని: మండల కేంద్రంలో రూ.10 లక్షల ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు గురువారం ఎంపీపీ దేవరకొండ శిరీష, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు శంకుస్థాపన చేశారు. అదే విధంగా చింతకానిలోని బొప్పారం గ్రామంలో రూ.5 లక్షల మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణానికి ఎంపీపీ కోపూరి పూర్ణయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో తగిన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, నాయకులు బండారు నర్సింహారావు, మల్లెల లక్ష్మణరావు, కడియం శ్రీనివాసరావు, బుర్రా నారాయణ, సూరంశెట్టి భాస్కరరావు, షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకటనర్సయ్య, కూరెళ్ల శంకర్, ఆకుల నాగేశ్వరరావు, షేక్ జానీబాషా, సూరంశెట్టి రాజేష్, మెట్టు కృష్ణ, గుడేటి బాబురావు, రావూరి నాగబాబు, కంచర్ల చంద్రమోహన్, షేక్ షాబాష్, షేక్ బాజీ, తక్కెళ్లపాటి వెంకటేశ్వర్లు, మారెళ్ల సాంబశివరావు, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, పందిళ్లపల్లి ఎంపీటీసీ సభ్యుడు వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగార్జున్, నాయకులు వెంకటేశ్వర్లు, అలీం, రాంబాబు, మజీద్, ఆదామ్ సాహెబ్, రామలింగయ్య, సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, రాము, రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివశంకర్ తదితరులు ఉన్నారు.

'సంకల్పయాత్ర'ను విజయవంతం చేయండి


మధిర: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న శ్రీధర్ రెడ్డి

మధిర/వేంసూరు: రాష్ట్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు పర్సా రాంబాబు కోరారు. గురువారం మధిర పార్టీ కార్యాలయంలో సంకల్పయాత్ర గోడపత్రికలను ఆవిష్కరించారు. అదే విధంగా వేంసూరులోని బీజేపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళలకు ఉచితంగా మంజూరైన ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ చేపట్టిన సంకల్ప యాత్ర ఈ నెల 25న ఖమ్మం జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. 26న మధిర నియోజకవర్గంలోకి ప్రవేశించి మధిర పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో, ప్రధాన కూడళ్లలో సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు, బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాలరెడ్డి, గుగులోత్ నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, మండల అధ్యక్షుడు గుండా చంద్రశేఖర్ రెడ్డి, బోనకల్ మండల అధ్యక్షుడు అప్పారావు, చింతకాని మండల అధ్యక్షుడు ఆలస్యం వీర ప్రసాద్, జిల్లా నాయకుడు కుంచం కృష్ణారావు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, బాలకృష్ణరెడ్డి, పాలా నాగసురేంద్రరెడ్డి, మహేష్, నవీన్, మాదవాచారి ఆచంట నాగస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి


మాట్లాడుతున్న ఎంఈఓ ప్రభాకర్‌రావు

ఎర్రుపాలెం: విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవిత, ఎంఈఓ వై.ప్రభాకర్‌లు సూచించారు. గురువారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాజు అధ్యక్షతన నిర్వహించిన పదో తరగతి ఫేర్‌వెల్ వేడుకలకు హాజరైన సందర్భంగా వారు మాట్లాడారు. బాగా చదువుకుని ఉన్నత స్థానంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సమాజంలో మంచి గౌరవం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పది విద్యార్థులకు ఎస్‌జేకేఎం కళాశాల డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి, కరస్పాండెంట్ నాగిరెడ్డి సౌజన్యంలు పరీక్ష ప్యాడ్లు అందించారు. ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కృష్ణప్రసాద్, వీరన్న, పీడీ చిన్నిలను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెరుమాళ్ల శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, శశికళ, కరీమున్నీసా బేగం, భావసన్, కుటుంబరావు, దత్తాత్రేయకుమార్, పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకానగర్, పాత గ్రామ పంచాయతీ రోడ్డు, హనుమాన్ బజార్, బీసీ కాలనీ, ఎక్సైజ్ ఆఫీస్‌రోడ్డు, పాత తండా, శాంతినగర్, టీచర్స్ కాలనీ, అయ్యప్పస్వామి ఆలయం, వైష్ణవి పాల ఫ్యాక్టరీ ప్రాంతాలలో విద్యుత్ మరమ్మతులు నిర్వహిస్తున్నందున ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖాధికారులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఎర్రుపాలెం: మండలంలోని వెంకటాపురం, ఎర్రుపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో మరమ్మత్తులు చేపట్టనున్న క్రమంలో ఈ నెల 23వ తేదిన ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈఈ జి.అనూష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని మీనవోలు, పెద్దగోపవరం, వెంకటాపురం, నారాయణపురం జమలాపురం, కండ్రిక, తెల్లపాలెం, బంజర, ఎర్రుపాలెం, పెగళ్లపాడు, రేమిడిచర్ల, కొత్తపాలెం గ్రామాల ప్రజలు తమకు సహకరించాలన్నారు.

పిల్లల దీర్ఘాయువుకు స్వర్ణామృత ప్రాశన


పిల్లలకు స్వర్ణామృత ప్రాశన వేస్తున్న లోకేశ్వరరావు

సత్తుపల్లిరూరల్: పిల్లల దీర్ఘాయువుకు స్వర్ణామృత ప్రాశన ఆయుర్వేద మందు బాగా ఉపయోగపడుతుందని వికాస తరంగిణి జిల్లా కన్వీనర్ చల్లగుళ్ల లోకేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని బేతుపల్లి గ్రామంలో పుష్యమి నక్షత్రం సందర్భంగా శ్రీత్రిదండి శ్రీరామన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ మెడిసిన్ 16 ఏళ్ల లోపు పిల్లలకు ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజు 18 నెలల పాటు వేయించాలని, దీని వల్ల పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల, స్మరణ శక్తి, గ్రహణ శక్తి, జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9948924056 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

మధిర: విధి నిర్వహణలో ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తే తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత అన్నారు. మధిర మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి కోదాడకు బదిలీ అయిన అంబటి రమాదేవిని గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లత మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణం అన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తే ప్రజల నుంచి ఆదరాభిమానాలు పొందుతారని అన్నారు. మూడేళ్లపాటు మధిరలో కమిషనర్‌గా విధులు నిర్వహించిన రమాదేవి ప్రజలకు మెరుగైన సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

'మోదీది నిరంకుశ పాలన'



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్

కొణిజర్ల: కేంద్రంలో మోదీ సర్కారు తీరు నిరంకుశ పాలనకు నిదర్శనమని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ విమర్శించారు. గురువారం కొణిజర్ల దొండపాటి భవన్‌లో తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పంటలకు మద్దతు ధర ఇవ్వాలనే స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కోసం రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టడానికి రైతులు దేశ వ్యాప్త పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు యర్రా బాబు, దొండపాటి రమేష్, మండల కార్యదర్శి వేముల కొండ రమేష్, నాయకులు స్వర్ణ రమేష్, గడల శ్రీనివాసరావు, పిట్టల రాంబాబు, తోటపల్లి సీతారాములు, సుదర్శన్, సోమయ్య పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో యువత పాల్గొనాలి


విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్న ఎస్సై మధుబాబు

బోనకల్: సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని ఎస్సై మధుబాబు అన్నారు. మండలంలోని రావినూతల ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ప్రణాళికాబద్ధంగా చదవడం ద్వారా ర్యాంకులు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు నాగరాజు, నరేష్, దరావత్ హరి, గణేష్, వినోద్, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులపై కాల్పులు దారుణం


సత్తుపల్లిలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు


వైరాలో..


మధిర/ బోనకల్/ సత్తుపల్లిటౌన్/ పెనుబల్లి/ ఏన్కూరు/ కొణిజర్ల/ వైరారూరల్/ కారేపల్లి: పంజాబ్, హరియాన సరిహద్దుల్లో పోలీసులు రైతులపై కాల్పులు జరపడాన్ని నిరసిస్తూ గురువారం మధిరలోని తెలంగాణతల్లి విగ్రహం వద్ద, బోనకల్‌లోని వైరా–మధిర ప్రధాన రహదారిపై, సత్తుపల్లి, పెనుబల్లిలోని వీయంబంజర్ రింగ్ సెంటర్‌లో, ఏన్కూరు, కొణిజర్ల, కారేపల్లి మండలాల్లో వామపక్ష పార్టీలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పంట ఉత్పత్తులకు మద్దతు ధర కోరుతూ మలిదశ ఉద్యమం ప్రారంభించిన రైతులపై మోదీ ప్రభుత్వం కాల్పులు నిర్వహించిందని దుయ్యబట్టారు. ఈ కాల్పుల్లో శుభకరణ్‌సింగ్ అనే రైతు మృతి చెందటంపట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు డి.నాగేశ్వరావు, రాములు, లెనిన్, వెంకటేశ్వర్లు, ఎ.శరత్, రావుల రాజబాబు, దండు ఆదినారాయణ, కె.సర్వేశ్వరరావు, రమేష్, వెంకట్రావ్, భాషా, రాఘవులు, శ్రీను, హరికృష్ణ, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అప్పారావు, రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ ఖాసీం, రైతు సంఘం నాయకులు సోమయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, సుదర్శన్, వెంకయ్య, లక్ష్మయ్య, కిషన్, సలీమ్ ఖాన్, బాణాల శ్రీనివాసరావు, సీపీఎం వైరా రూరల్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు షేక్ జానిమియా, ఉద్దండు షాహెబ్, చంగల ముత్తయ్య, బూరుగు జయరాజు, ప్రేమ్‌కుమార్, నాగరాజు, బాణాల విశ్వనాదం, వెంకటేశ్వర్లు, తోటకూర భద్రయ్య, అఖిల భారత కిసాన్ సభ జిల్లా నాయకుడు మందా సైదులు, రాధాకృష్ణ, మురళి, మోహన్‌రావు, విల్సన్, శివయ్య, కిషోర్, బాజీనేని వెంకటనరసయ్య, వాసిరెడ్డి పార్థసారథి, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, నాయకులు యంగల కరుణాకర్, వెంకటమ్మ, తోటపల్లి కోటి, చావా రామకృష్ణ, జనార్ధన్‌రావు, ఉజ్వల్, శ్యామ్, రైతు సంఘం నాయకుడు కొమ్మినేని సుధాకర్, గాయం తిరుపతిరావు, బీరెల్లి లాజరు, మిద్దె స్వామి, కొప్పుల వెంకటేశ్వరరావు, చిరంజీవి, ఎన్ ప్రతాప్, పి.భాస్కర్, టి.వెంకటేశ్వరరావు, ముత్తారావు, సీపీఎం నాయకులు వజ్జా రామారావు, ముండ్ల ఏకాంబరం, కరపటి సీతారాములు, ఎన్డీ నాయకులు వై. ప్రకాష్‌లు, వై.జానకి, కావేటి నాగేశ్వరరావు, బి.వీరూ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు


వైరా: మండలంలో వివిధ పాఠశాలల్లో పని చేస్తూ గెజిటెడ్ హెచ్‌ఎంలుగా పదోన్నతి పొందిన, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న, బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన ప్రధానోపాధ్యాయులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ వైరా మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, పాల్గొని ఉపాధ్యాయులను అభినందించారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోత్కూరి మధు సన్మానం చేసిన పీఆర్‌టీయూ సంఘ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు, హెచ్‌ఎంలు మల్లీశ్వరి, విజయాబాయి, విజయ్ అమృతకుమార్, దయాకర్‌రావు, పాటి రామచంద్రయ్య, వెలిశెట్టినరసింహారావు, గోవర్ధనరెడ్డి, ఐజాక్, జగపతి, మహేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కు చెల్లించుకున్న కాంగ్రెస్ కార్యకర్త


మొక్కు చెల్లించుకుంటున్న మాధవరావు

కల్లూరురూరల్: మండలంలోని కప్పలబంధం గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బీరవెల్లి మాధవరావు అసెంబ్లీ ఎన్నికల్లో డాక్టర్ మట్టా రాగమయి గెలిస్తే తాను నిర్మలగిరి మేరీమాత పుణ్యక్షేత్రంలో మెట్లు ఎక్కి మొక్కు తీర్చుకుంటానని మొక్కుకున్నాడు. ఈ మేరకు గురువారం ఆయన పశ్చిమగోదావరిజిల్లాలోని గౌరీపట్నం వద్ద గల మేరీమాత పుణ్యక్షేత్రంలో మోకాళ్లపై 176 మెట్లు ఎక్కి తన మొక్కు చెల్లించుకున్నాడు. మాధవరావు వెంట కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం


వృద్ధులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

వైరారూరల్: అంతర్జాతీయ కవలల దినోత్సవం (ట్విన్స్ డే) రోజు.. పుట్టిన కవల సోదరులు, మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గుడిమెట్ల వెంకట రోహన్, గుడిమెట్ల వెంకట రోషన్‌ల పుట్టిన రోజు వేడుకలను మండలంలోని గొల్లపూడి వృద్ధాశ్రమంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడంతో పాటు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిని మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే వృద్ధులను, గౌరవించటం, ఆదరించటం నేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ సహాయ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, గొల్లపూడి వృద్ధుల విశ్వాస వసతి గృహము ఇన్‌చార్జ్ కె.విజయకుమారి, దమయంతమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.